రాగం : తాళం : గానం :

రచన : డా॥యం. పద్మినీ దేవి సంగీతం : కె. రామాచారి

# 122. వింతలూ

ప ॥ వింతలూ విశేషాలు – వివిధ సాంప్రదాయాలు
విలసిల్లే సంస్కృతులు వివరంగా చూపుతుందీ
ప్రపంచమే – పాఠాశాల
పర్యటించి తెలుసుకో తెలుసుకో ॥ వింతలూ ॥

చ ॥ 1 చదివి నేర్చుకోవాలి పుస్తకాలలో జ్ఞానం
తిరిగి చూసి నేర్వాలి విశ్వంలో విజ్ఞానం
గోలుకొండ, ఓరుగల్లు, కొండవీడు, అమరావతి
శిథిలాలు శిల్పాలు గత చరిత్ర పాఠాలు
ప్రపంచమే పాఠశాల – పర్యటించి తెలుసుకో తెలుసుకో
తెలుసుకో తెలుసుకో తెలుసుకో ॥ వింతలూ ॥

చ ॥ 2 సప్త స్వరములు పలికే రాతి స్తంభాలు నీకు
ప్రకృతిలోని రహస్యాలు బోధించే గురువులు
ఎత్తైన కొండలు – ఎగసి ఎగసి పడే వాగులు
పచ్చనైన పొలాలు – ప్రకృతి మాత చిరు నవ్వులు
దేశ చరిత వివరించే – జాతి ఘనత వినిపించే
సుందరమౌ మనదేశం – చూసి భావి మలచుకో
ప్రపంచమే పాఠశాల – పర్యటించి తెలుసుకో తెలుసుకో
తెలుసుకో తెలుసుకో – తెలుసుకో ॥ వింతలూ ॥